క్లుప్తంగా

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

పార్టీ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్



మాట్లాడుతున్న చంద్రశేఖర్

షాబాద్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ షాబాద్ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని హైతాబాద్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి సత్తా చాటాలన్నారు. కేంద్రం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని విమర్శించారు. కార్పొరేట్ సంస్థలకు తప్ప, పేద, మధ్య తరగతి ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై ప్రజలు విసిగి పోయారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ గెలుపుకోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలన్నారు.

దూడల ప్రదర్శన



లేగదూడకు నట్టల నివారణ మందు వేస్తున్న రాజీవ్ పైలెట్

కేశంపేట: కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శనను మండలంలోని అల్వాల గ్రామంలో శుక్రవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పశువైద్యాధికారి రాజీవ్ పైలెట్ పాల్గొని ఎదకు వచ్చిన పశువులకు సకాలంలో కృత్రిమ గర్భధారణ చేయించాలని సూచించారు. అనంతరం కృత్రిమంగా పుట్టిన దూడల ప్రదర్శనలో పాల్గొన్న వాటిలో నట్టల నివారణకు మందు వేశారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, ఇంటాస్ ఫార్మా కంపెనీ సంయుక్తంగా సరాఫరా చేసిన మినరల్ మిక్సర్, క్యాల్షియం, నట్టల నివారణ మందులను రైతులకు అందజేశారు. అధి కారులు, రైతులు, నాయకులు చంద్రయ్య, గోపాల్, సంతోష్‌కుమార్, రాజు, లక్ష్మణ్‌కుమా ర్, మహేశ్, రమేశ్, సాబేర్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం



ఆలయ అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న రాజు, గ్రామస్తులు

కేశంపేట: మండలంలోని పుట్టోనిగూడలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి గ్రామ వార్డు సభ్యుడు పెద్దని పావణిరాజు ముదిరాజ్ శుక్రవారం రూ. 45 వేల విరాళం అందజేశారు. గ్రామ సర్పంచ్ జగన్ నాయక్, నాయకులు నారాయణ, రాజు నాయక్, రాజు, భాస్కర్ యాదవ్, యాదయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

కేజీబీవీ రోడ్డును అభివృద్ధి చేయండి

కొత్తూరు: మండల కేంద్రం శివారులో ఉన్న కస్తూర్బాగాంధీ బాలికల హాస్టల్‌కు వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలని ఏబీవీపీ మండల కన్వీనర్ నరేష్‌చారి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు గుంతలమయంగా మారిందని, వీధి దీపాలు లేని కారణంగా రాత్రిళ్లు రాకపోకలకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. రాత్రి, అత్యవసర సమయాల్లో హాస్టల్‌కు వెళ్లేందుకు సిబ్బంది, విద్యార్థినులు భయాందోళనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డును అభివృద్ధి చేయాలని ఆయన కోరారు.

నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

మొయినాబాద్: నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని షాద్‌నగర్ ఏడీఏ రాజారత్నం హెచ్చరించారు. మొయినాబాద్‌లోని సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్ షాపుల్లో శుక్రవారం వ్యవసాయాధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బాలాజీ ఫెర్టిలైజర్ షాపులో స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. విత్తనాలు ఎంత ధరకు విక్రయిస్తున్నారు. రసీదులు ఇస్తున్నారా అనే విషయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విత్తనాలు కొనే రైతులకు రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఏవో రాగమ్మ ఉన్నారు.



రికార్డులు పరిశీలిస్తున్న రాజారత్నం

గ్రూప్ - 4కు సర్వం సిద్ధం

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- షాద్‌నగర్‌లో 19 కేంద్రాలు
- చేవెళ్లలో 26 కేంద్రాలు



షాద్‌నగర్‌లోని గ్రూప్- 4 పరీక్ష కేంద్రం

షాద్‌నగర్/చేవెళ్ల: గ్రూప్ -4 పరీక్ష నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం జరిగే పరీక్షకు అభ్యర్థులు నిర్దేశించిన సమయం కంటే ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు. పావు గంట ముందే కేంద్రాల గేట్లకు తాళాలు వేయనున్నారు. షాద్‌నగర్‌లో అధికారులు 19 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 5,892 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఫరూఖ్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఫరూఖ్‌నగర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, షాద్‌నగర్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, విజ్ఞాన్ జూనియర్ కళాశాల, ఉర్దూ మీడియం పాఠశాల, బీఏఎం డిగ్రీ కళాశాల, జీనియస్ గ్రామర్ హైస్కూల్, ఎస్‌వీపీ డిగ్రీ కళాశాల, మాంటిస్సోరీ ఇంగ్లిష్ మీడియం స్కూల్, శ్రీ సత్య సాయి హై స్కూల్, విశ్వభారతీ జూనియర్ కళాశాల, శ్రీ చైతన్య స్కూల్, నారాయణ టాలెంట్ స్కూల్, బ్రిలియంట్ గ్రామర్ స్కూల్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ఢిల్లీ వరల్డ్ స్కూల్, మరియా రాణి శాంతి విద్యానికేతన్ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహించనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్ష కేంద్రాలకు ప్రత్యేక అధికారులను నియమించారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, లైజన్ ఆఫీసర్లు విధులు నిర్వహిస్తారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లలో ఎంఈఓ, ఎంపీడీఓ, ఆర్‌ఐ‌ఓ డీటీ డిప్యూటీ ఈఈ, తహసీల్దార్లు ఉంటారు. ఒక్కో ఫ్లయింగ్ స్క్వాడ్‌కు నాలుగు పరీక్ష కేంద్రాలను కేటాయించారు. అదేవిధంగా ఒక్కో పరీక్ష కేంద్రానికి ప్రత్యేక ఆఫీసర్లను నియమించారు.

హాల్ టికెట్, గుర్తింపు కార్డు తప్పనిసరి

పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించే అభ్యర్థులు సంబంధిత అధికారులకు హాల్ టికెట్‌లతో పాటుగా, ఒరిజినల్ గుర్తింపు కార్డును చూపించాల్సి ఉంటుంది. సెల్ ఫోన్లు, గడియారాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, విలువైన వస్తువులు కేంద్రాల్లోకి అనుమతించరు. పరీక్ష రాసే అభ్యర్థులు సమయం తెలుసుకునేందుకు అరగంటకు ఒకసారి బెల్ కొట్టనున్నారు. కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

చేవెళ్ల డివిజన్‌లో..

చేవెళ్ల: గ్రూప్ -4 పరీక్షలకు చేవెళ్ల డివిజన్‌లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శనివారం జరిగే పరీక్షలకు చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ వేణుమాధవ్‌రావు తెలిపారు. మూడు మండలాల్లో 26పరీక్ష కేంద్రాలు, 10,224 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు.

మొయినాబాద్ మండలంలో..

మొయినాబాద్: గ్రూప్ -4 పరీక్షలకు మండలంలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం 6,622 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారు. చిలుకూరు పరీక్ష కేంద్రంలో 360 మంది, పల్లవి ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో 480, విద్యాజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో 504, అజీజ్‌నగర్ జిల్లా పరిషత్ పాఠశాలలో 288, ఎన్‌టీఆర్ స్కూల్‌లో 504, స్వామినారాయణ గురుకుల్ స్కూల్‌లో 312, సుజాత ఇంటర్నేషనల్ స్కూల్‌లో 1056, జేబీఆర్‌ఈసీలో 790, గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో 960, కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో 768, సిద్ధార్థ జూనియర్ కళాశాలలో 312, భరత్ తేజ హై స్కూల్‌లో 288 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారు. గ్రూప్-4 పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.

పేదల సంక్షేమానికి కేంద్రం పెద్ద పీట

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి

షాద్‌నగర్: పేదల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పెద్ద పీట వేసిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో ఇంటింటి బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గడిచిన తొమ్మిదేళ్ల కాలంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపట్టిందన్నారు. రైతులకు సంక్షేమానికి భరోసా కల్పిస్తూ నాలుగు కోట్ల మంది అన్నదాతలకు కిసాన్ క్రెడిట్ కార్డులను అందజేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు కేంద్రం రూ. 4.7లక్షల కోట్ల రుణాలను మంజూరు చేసిందని వివరించారు. నిరుపేదల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఇందులో ఐదు కోట్ల మందికి పైగా లబ్ధిపొందారని చెప్పారు. ప్రధానమంత్రి సహాయ నిధి ద్వారా ఆస్పత్రులకు విలువైన పరికరాలను అందించడం జరిగిందని, వ్యాధుల నివారణకు మిషన్ ఇంద్ర ధనుష్ ద్వారా పిల్లలు, గర్భిణులకు టీకాలు వేస్తున్నట్లు తెలిపారు మహిళల ఆత్మగౌరవం కాపాడేందుకు స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించడం, ఉజ్వల పథకం ద్వారా ఉచిత సిలిండర్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో రాచరికపు పాలనను సాగుతోందని, దాన్ని అంతమొందించేందుకు ప్రజలకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బొంతపల్లి విద్యాసాగర్ సహకారంతో సత్యశ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా, కిషోర్‌రెడ్డి, హన్మంత్, భరత్, రఘు, నర్సింలు, శ్రావణ్, గిరి, నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మహిళా కూలీకి కరపత్రం అందజేస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి, నాయకులు

రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్



కొత్తపేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

కేశంపేట: బీజేపీ బలోపేతానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేపల్లి అశోక్‌గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని కొత్తపేటలో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహ యాదవ్ ఆధ్వర్యంలో మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తమిళనాడు రాష్ట్రం తిరుచ్చి జిల్లా నుంచి రాజేంద్రన్ వచ్చారు. ఆయన వెంట పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతోందని విమర్శించారు. కార్యకర్తలు బూత్ స్థాయిలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ప్రజావ్యతిరేక పాలనతో పాటు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రాష్ట్రంలో ఎన్నికల్లో ఎప్పుడు వచ్చినా బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు విటల్‌గౌడ్, పాండురంగారెడ్డి, నరేందర్‌రెడ్డి, మణికంఠ, వెంకటేశ్వర్, సాయిబాబా, చందు, మహేష్, పాండు, కృష్ణయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థానాల్లో నిలవాలి



షాద్‌నగర్: నోటు పుస్తకాలు అందుకున్న విద్యార్థులు



శంకర్‌పల్లి: నోటు పుస్తకాలతో విద్యార్థులు, సాయి సేవాదళ్ సభ్యులు

షాద్‌నగర్: విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఎఫ్‌సీఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిత్తా థామస్‌రెడ్డి అన్నారు. ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ ఇన్ నీడ్ (ఎఫ్‌సీఎన్) సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 1700 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా థామస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శివకుమారి, ఉపాధ్యాయులు, ఫౌండేషన్ ప్రతినిధులు రమేష్, ఆంజనేయులు, డాక్టర్ గీతా, శ్రీను పాల్గొన్నారు.

చదువుల్లో రాణించాలి

శంకర్‌పల్లి: విద్యార్థులు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థానాల్లో నిలవాలని శ్రీ షిరిడీ సాయి సేవాదళ్ వ్యవస్థాపకులు రత్నాజీ రావు ఆకాంక్షించారు. శుక్రవారం శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర, అయ్యప్పరెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల, పిల్లిగుండ్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శ్రీ షిరిడీ సాయి సేవాదళ్ ఆధ్వర్యంలో రూ. 25వేలు విలువగల నోటు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో చదివే పేద విద్యార్థులకు తమ సంస్థ అండగా ఉంటుందన్నారు. కాగా విద్యార్థులు బాగా చదివి గ్రామానికి, తల్లిదండ్రులను పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ఉపాధ్యాయులు రాజశేఖర్, సదాలక్ష్మీ, అశోక్, బాలమణి, సేవాదళ్ సభ్యులు సుబ్రహ్మణ్యం, చక్రధర్, శివసాయి, జితేందర్‌గౌడ్, ఉమామహేశ్వర్‌రావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ప్రొద్దటూరు ఎంపీటీసీ బొల్లారం ప్రవళిక, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లారం వెంకట్‌రెడ్డి సూచించారు. ప్రొద్దటూరు జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతిలో మంచి మార్కులు సాధించిన 7మంది విద్యార్థులకు శుక్రవారం ఒక్కొక్కరికి రూ. 10వేల గదదు బహుమతిని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని సాగితే ఫలితం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జంగయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ స్థలంలో ఆలయ నిర్మాణమా?

ఆపాలని మున్సిపల్ కమిషనర్, పోలీసులకు ఫిర్యాదు

షాద్‌నగర్ రూరల్: పట్టణంలోని రతన్ కాలనీలో మున్సిపాలిటీకి చెందిన భూమిని కొందరు కొంత మేర ఆక్రమించి ఆలయ నిర్మాణం చేపట్టారని, ఆ పనులను ఆపాలని కాలనీ వాసులు కోరారు. శుక్రవారం ఈ మేరకు యాదగిరి, సంతోష్, రాము, రమేష్, రాజు, దశరథ్, దాసు, వినోద్, నరేష్, శ్రీనివాస్ తదితరులు మున్సిపల్ కమిషనర్, పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రతన్ కాలనీలో ఇళ్ల మధ్య మున్సిపాలిటీకి 150 గజాల స్థలం ఉందని తెలిపారు. ఆ స్థలం చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు మున్సిపల్ శాఖ పునాదులు కూడా వేసిందన్నారు.



మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న రతన్ కాలనీ వాసులు

ఖాళీగా ఉన్న ఈ స్థలంలో కొందరు అర్ధరాత్రి వేళ ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కాలనీ వాసులకు తెలియకుండా ఇలా చేయడం సరి కాదని అన్నారు. వెంటనే పనులను ఆపాలని వారు అధికారులను కోరారు.


కాంగ్రెస్ బలోపేతానికి సైనికుల్లా శ్రమించాలి




కమిటీ నూతన సభ్యులకు నియామక పత్రాన్ని అందజేస్తున్న బాల్‌రాజ్‌గౌడ్

షాద్‌నగర్ రూరల్: నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఫరూఖ్‌నగర్ మండలం కొండన్నగూడలో బీసీ సెల్ అధ్యక్షుడు బసప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాయిలు, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాయదయ్యగౌడ్ ఆధ్వర్యంలో బీసీసెల్, ఎస్సీసెల్ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సెల్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కృష్ణయ్య, అధ్యక్షుడిగా చెన్నయ్య, ఉపాధ్యక్షుడిగా రాంచంద్రయ్య, శంకరయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శిగా యాదగిరి, కార్యదర్శిగా చాకలి లక్ష్మయ్య, కోశాధికారిగా శివను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీసెల్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రమేష్, అధ్యక్షుడిగా రవీందర్, ఉపాధ్యక్షుడిగా దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా నర్సింలు, కార్యదర్శిగా ఊషయ్య, కోశాధికారిగా జంగయ్యను ఎన్నుకున్నారు. అనంతరం బాల్‌రాజ్‌గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సక్రునాయక్, ఎంపీటీసీ మాజీ సభ్యులు సురేష్‌గౌడ్, కృష్ణవేణి, నాయకులు కృష్ణయ్య, అంజయ్య, రాములు, లక్ష్మయ్య, నర్సింహ, మల్లారెడ్డి, రాజు, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి



షాద్‌నగర్ రూరల్: ఆర్టీసీ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



కేశంపేట: పాఠశాలకు నడిచి వెళ్తున్న విద్యార్థినులు

షాద్‌నగర్ రూరల్: మండల కేంద్రం, ఇతర పట్టణాల్లో చదువుతున్న గ్రామీణ ప్రాంత విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని షాద్‌నగర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు సంతోష్ డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల నుంచి షాద్‌నగర్‌కు వచ్చే విద్యార్థులు బస్సు సౌకర్యం లేకుండా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. శుక్రవారం ఆర్టీసీ డిపో సూపరింటెండెంట్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. గతంలో ప్రతి గ్రామానికీ ఆర్టీసీ బస్సు నడిచేదని, ప్రస్తుతం బస్సులను నిలిపి వేయడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ప్రైవేట్ వాహనాల్లో ప్రమాదకర ప్రయాణం చేస్తున్నరని తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు శివ, వెంకటయ్య, నర్సింహ్మారావు, రమేష్, అశోక్, భరత్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేశంపేట: మండలంలోని బోదునంపల్లి నుంచి విద్యార్థులు స్కూల్‌కి వెళ్లి వచ్చే సమయాల్లో బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామం నుంచి నిత్యం పదుల సంఖ్యలో వి ద్యార్థులు మండల కేంద్రమైన కేశంపేటకు రాకపోకలు సాగిస్తుంటారని తెలిపారు. పాఠశాలకు వెళ్లి వచ్చేందుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో నడిచి గ్రామానికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వి ద్యార్థులు పాఠశాలకు వెళ్లి వచ్చే సమయాల్లో బ స్సులు నడపాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మన్‌మర్రిని ఆదర్శ జీపీగా తీర్చిదిద్దుతాం

జెడ్పీటీసీ అవినాశ్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న అవినాశ్‌రెడ్డి

షాబాద్: మన్‌మర్రి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతామని షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గ్రామంలో రూ. 10లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సర్పంచ్ సుహాసిని, బీఆర్ఎస్ నాయకుల అభ్యర్థన మేరకు గ్రామంలో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని టీచర్ గిరిజ జెడ్పీటీసీని కోరారు. స్పందించిన అవినాశ్‌రెడ్డి అంగన్‌వాడీ సెంటర్‌కు విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ అనురాధకు ఫోన్‌లో సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ఆరీఫ్, పాండురంగారావు, ఉప సర్పంచ్ గోపాల్, సహకార సంఘం డైరెక్టర్ నర్సింహులు గౌడ్, మాజీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

కొత్తూరు: మండలంలోని పలు గ్రామాల రహదారుల్లో ప్రమాదకరంగా ఉన్న మూల మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు. మూలమలుపుల వద్ద తరచూ ప్రమాదాలు జరిగి వాహనదారులు గాయపడుతున్నారు. అయినా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. పెంజర్ల నుంచి సిద్దాపూర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డులో పెంజర్ల జెడ్పీహెచ్‌ఎస్ ఎదురుగా ఉన్న మలుపు ప్రమాదాలకు నిలయంగా మారిందని స్థానికులు తెలిపారు. ఇక్కడ ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలకు గురికాక తప్పదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాల నివారణకు మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనచోదకులు కోరుతున్నారు.



పెంజర్ల వద్ద ప్రమాదకరంగా మూల మలుపు

జర్మన్ సాంకేతిక సాయంతో
ప్రభావ వంతమైన రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్
జర్మన్‌టెన్ హాస్పిటల్స్, హైదరాబాద్‌కి చెందిన డా॥ మీర్ జవాద్ జర్ ఖాన్, MBBS, MS (ఆర్థో), M.Ch (ఆర్థో), ఫెలోషిప్ ఇన్ ఆర్థోప్లాస్టీ (జర్మనీ), రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ గురించి తెలియజేస్తున్నారు.
Doctors Day Greetings



డా॥ మీర్ జవాద్ జర్ ఖాన్



మీరు మెరుగైన, సురక్షితమైన మోకీలు మార్పిడి సర్జరీ కోసం చూస్తున్నట్లయితే, జర్మన్ సాంకేతికతతో చేసే రోబోటిక్ మోకీలు మార్పిడి మీకు సరైనది. గాయాలు తక్కువగా ఉండి, వేగంగా కోలుకోవచ్చని డా॥ మీర్ జవాద్ జర్ ఖాన్, మేనేజింగ్ డైరెక్టర్ మరియు చీఫ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, జర్మన్‌టెన్ హాస్పిటల్స్, హైదరాబాద్ వారు తెలిపారు. జర్మన్‌టెన్ హాస్పిటల్స్ వారు అధునాతనమైన జర్మన్ టెక్నాలజీని ఇండియాకి తెచ్చి తమ పేరును నిలబెట్టుకోవడమే కాక, విశిష్టతను చాటుతున్నారు. ప్రారంభం అయిన నాటి నుండి, మన హాస్పిటల్ తక్కువ ఖర్చుతో ధీటైన సదుపాయాలు, స్పెషలిస్ట్ డాక్టర్లతో, అధునాతన పద్ధతులను అందించుటలో ముందుండి తమ సమర్థతను చాటుతుంది.

అడ్వాన్స్‌డ్ రోబోటిక్ టెక్నాలజీ వలన ప్రయోజనాలు :
- అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ మెరుగైన ఖచ్చితత్వానికి భరోసా ఇస్తుంది.
- కణజాలం తక్కువగా ప్రభావితం కావడం వలన పోస్ట్-ఆపరేటివ్ నొప్పి తక్కువగా ఉంటుంది.
- సురక్షితమైన సర్జరీ
- రక్తం తక్కువగా పోతుంది కాబట్టి, రక్త మార్పిడి అవసరం రేదు
- ఇన్ఫెక్షన్ రిస్క్ తక్కువ.
- కోతలు తక్కువగా ఉండటం వలన గాయపు మచ్చలు తక్కువ.
- హాస్పిటల్‌లో ఎక్కువ సమయం ఉండాల్సిన పని లేదు.
- త్వరగా కోలుకోవచ్చు.
- సర్జరీ చేసిన సుమారు 6 గంటల తర్వాత పేషెంట్ నడవటం ప్రారంభించవచ్చు.
- చాలా కేసులలో ఉత్తమమైన క్లినికల్ ఫలితాలు.

మోకాలి మార్పిడి కోసం అడ్వాన్స్‌డ్ రోబోటిక్ టెక్నాలజీ:
జర్మన్‌టెన్ హాస్పిటల్స్ వారు అత్యాధునిక సాంకేతికతలను ఉపయోగిస్తూ ప్రభావ వంతమైన జర్మన్ ఖచ్చితత్వంతో కూడిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌ను అందిస్తున్నారు. జర్మనీలో రోబోటిక్ టెక్నాలజీలో శిక్షణ పొందిన డా॥ మీర్ జవాద్ జర్ ఖాన్ వేలాది సంక్లిష్టమైన ట్రామా మరియు జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు మరియు ఆర్థోస్కోపిక్ కన్‌స్ట్రక్షన్స్‌ను చేపట్టారు.23 సంవత్సరాలకు పైగా ఉన్న అనుభవంతో విశేషమైన మార్పులతో లేటెస్ట్ అడ్వాన్స్‌లను సమ్మిళితం చేశారు.
హాస్పిటల్‌లోని డాక్టర్లు పేషెంట్లు పూర్తిగా కోలుకునేందుకు, వారి సంతృప్తి కొరకు అత్యాధునిక పరికరాలతో ఇన్‌వాసివ్ మరియు నాన్-ఇన్‌వాసివ్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీ రెండిటినీ చేస్తారు.
జర్మన్ ఖచ్చితత్వంతో కూడిన జాయింట్ రీప్లేస్‌మెంట్ టెక్నాలజీ నొప్పిలేని సురక్షితమైన సర్జరీని అందించి, సర్జరీ తర్వాత త్వరగా కోలుకునేలా చేస్తుంది. దాని వలన రోగి 6 గంటలు గడిచిన తర్వాత నడవవచ్చు.

రోబోటిక్ మోకీలు మార్పిడి ఎందుకు ముఖ్యమైనది ?
రోబోటిక్ మోకీలు మార్పిడి సమయంలో, రోగి కాలికి ఆప్టికల్ ట్రాకర్స్ అనుసంధానం చేయబడతాయి. ట్రాకర్స్ ద్వారా సేకరించబడిన సమాచారం రోబోట్‌లోకి పంపబడుతుంది. అది ప్రమాదాన్ని తగ్గించేందుకు ఖచ్చితమైన ఎలైన్‌మెంట్‌ను మరియు మోకాలి బోన్‌కట్స్ లెక్కలోకి తీసుకునేందుకు వీలు కల్పిస్తుంది. ఇదే లెక్కను మాన్యువల్‌గా చేసినప్పుడు, చాలా ఎక్కువ సమయం పడుతుంది. అందువలన, అర్ధగంటకంటే తక్కువ సమయంలో రోబోటిక్ టెక్నాలజీ విధానం భద్రతకు హామీనిస్తూ ఉత్తమ ఫలితంఇస్తూ పూర్తవుతుంది. అంతే కాకుండా అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో సర్జరీ సమయంలో నాలుగు కోణాలున్న కండరాలు మరియు కండరాల స్నాయువులున్న బోన్ కట్స్‌ను మరింత ఖచ్చితంగా సరిచేస్తాయి.

సర్జన్ పాత్ర :
రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌లో, రోబోటిక్ ఆర్మ్ సహాయంతో సర్జన్ ఈ విధానంను నిర్వహిస్తారు. ఇది ఖచ్చితమైన గాట్లు, సరైన మోకాలి జాయింట్ ఎలైన్‌మెంట్, నిరూపిత ఫలితాలను అందించేందుకు వీలుకల్పిస్తుంది. అంతే కాకుండా సర్జన్ నైపుణ్యం మరియు ఖచ్చితత్వాన్ని పెంపొందించేందుకు కణజాలం తక్కువ కోతకు గురయ్యేలా రోబోట్ సహాయ పడుతుంది.

రోగులందరికీ జాయింట్ రీప్లేస్‌మెంట్ తప్పనిసరా?
జర్మన్‌టెన్ హాస్పిటల్‌లో ఆర్థరైటిస్ వచ్చినట్లు గుర్తించబడిన వారికి PRP స్టెమ్‌సెల్ థెరపీ, RF థెరపీ మరియు విస్కో సప్లిమెంటేషన్ వంటి తక్కువ ఇన్‌వాసివ్ చికిత్స సూచించబడుతుంది. తీవ్రతపైన ఆధారపడి NSAIDS, జీవనశైలిలో మార్పులు, బరువుతగ్గటం, వ్యాయామాలు, ఇంట్రా ఆర్టిక్యులర్ షాట్స్, ఫిజికల్ థెరపీ మరియు మోకాలి బ్రేసెస్‌తో సహా సిఫార్సు చేయబడతాయి. అయితే గ్రేడ్ 4 ఆర్థరైటిస్‌తో బాధపడేవారు సురక్షితమైన చికిత్సా విధానంతో స్వాంతన పొందని వారికి కీలుమార్పిడే ఉత్తమమైన మార్గం. సంప్రదాయ కీలుమార్పిడి ఇంప్లాంట్స్ 20-25 సంవత్సరాల పాటు ఉంటాయి 60 ఏళ్ళ కంటే తక్కువ వయస్సు గలవారికి చేయడంలేదు. జర్మన్ ప్రెసిషన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ వంటి కొత్త విధానాలు ఖచ్చితమైన ఇంప్లాంట్ ఏర్పాటు విధానంకు వీలుకల్పిస్తుంది మరియు చిన్న వయస్సుగల రోగులకు సూచించబడుతోంది. తద్వారా వారు సురక్షితంగా ఈ విధానంను పాటించి, ఉత్సాహవంతమైన జీవన విధానంను తిరిగి పొందగలుగుతారు.

ఎందుకు జర్మన్‌టెన్‌ను ఎంచుకోవాలి :
జర్మన్‌టెన్ హాస్పిటల్స్ వారు అత్యుత్తమ ప్రమాణాలను పాటిస్తూ రోగికి సౌకర్యవంతమైన వాతావర ణంలో ఉన్నతమైన చికిత్సను అందిస్తారు. అడ్వాన్స్‌డ్ లామినేర్ ఎయిర్‌ఫ్లో ఆపరేషన్ థియేటర్స్ పూర్తిగా ఇన్ఫెక్షన్లను తగ్గించడంలో దోహదకారిగా ఉంటాయి. సర్జరీ తరువాత సౌకర్యవంతమైన అధునాతనమైన వాతావరణాన్ని కూడా హాస్పిటల్ అందిస్తుంది.

GERMANTEN ORTHO & MULTI SPECIALITY HOSPITALS
ENGINEERING HEALTH
Institute for High Quality Multispeciality Services
Pillar No. 150, PVNR Express Way, Attapur Main Road,
Hyderabad -Telangana State. Cell: 99896 35555 | 92465 99936
www.germantenhospitals.com | info@germantenhospitals.com